కార్యకర్తలకు అండగా ఉంటా..

ఎమ్మెల్యే దానం నాగేందర్

బంజారాహిల్స్,జూన్ 6: సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానంలో ఓడినా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. గురువారం బంజారాహిల్స్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే దానం మాట్లాడుతూ.. పార్టీ ఆదేశాల మేరకు సికింద్రాబాద్ పార్లమెంట్ బరిలో దిగానని, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి మద్యం, డబ్బు పంపిణీ చేసి గెలిచారని ఆరోపించారు. ఎంపీగా ఓడినా నియోజకవర్గంలోని కార్యకర్తలకు అండగా నిలుస్తానని పేర్కొన్నారు.

ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలి

ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశం

హిమాయత్‌నగర్, జూన్ 6: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రభు త్వ రంగ సంస్థలు నిర్వీర్యం అవుతున్నాయని, యువత ఉపాధి పొందేందుకు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశం డిమాండ్ చేశారు. గురువారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ..పరిశ్రమలను నెలకొల్పి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లభించేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. కార్మికవర్గం ముందు అనేక సవాళ్లు ఉన్నాయని, ప్రజా ఉద్యమాలతో ప్రభుత్వ రంగ సంస్థలను, హక్కులను కాపాడుకోవాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

బడిబాట కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక

శంషాబాద్ రూరల్, జూన్ 6 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక సూచించారు. గురువారం శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడంతో పాటు నాణ్యమైన విద్యనందించాలన్నారు. పిల్లలు బడిలో ఉండాలి... పెద్దలు పనిలో ఉండాలనే నినాదంతో బడిబాట కార్యక్రమం నిర్వహించి.. బడీఈడు పిల్లలందరిని బడిలో చేర్చే విధంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పని చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయలు కల్పించి విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా చేస్తామని వివరించారు. డీఈవో సుశింద్ర రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించడం కోసం విద్యా శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజలందరి సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రతి విద్యార్థి పాఠశాలకు వచ్చే విధంగా అందరు కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తాసీల్దార్ నాగమణి, ఎంఈవో రాంరెడ్డి, ఉపాధ్యాయులు మధుసూదన్‌రెడ్డి, అల్‌భట్, అర్నల్డ్, వెంకటరమణగౌడ్, మల్లేశ్, బాల్‌రాజ్, ఎంపీవో ఉషా, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శంషాబాద్ మండలం, నర్కూడ ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, తదితరులు

ఉచిత విద్యావకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

జూబ్లీహిల్స్,జూన్ 6 : బడీడు పిల్లలు బడిలోనే ఉండాలని.. పిల్లలను బడి మాన్పించకుండా పాఠశాలకు పంపించాలని ఖైరతా బాద్-2 డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ శ్రావణ్‌కుమార్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పైసా ఖర్చులేకుండా అందిస్తున్న నాణ్యమైన ఉచిత విద్యావకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గురువారం రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్సీఆర్ హిల్స్ వినాయక్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభు త్వ పాఠశాలల్లో ఉచితంగా పాఠ్య పుస్తకాలు, రెండు జతల యూనిఫాంలు, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, సృజనాత్మక విద్య అందిస్తున్నట్లు తెలిపారు. బడిబాట కార్యక్రమాన్ని యూసుఫ్‌గూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం పరమేశ్వరమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు.. విద్యార్థులు, ఎస్ఎల్ఎఫ్ ప్రతినిధులతో కలిసి బ్యానర్లు, ప్ల కార్డులతో ర్యాలీలు నిర్వహించారు.

బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ ఐఓఎస్ శ్రావణ్‌కుమార్

బాబుల్‌రెడ్డినగర్‌లో బడిబాట కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు

ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి..

మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 6: విద్యార్థులు చక్కగా చదువుకుంటేనే బంగారు భవిష్యత్ ఉంటుందని బాబుల్‌రెడ్డినగర్‌లోని మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత అన్నారు. గురువారం బాబుల్‌రెడ్డినగర్‌లో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. మన బస్తీలో మన బడి ఉండగా ప్రైవేటు బడుల్లో చేర్పించడం మానుకోవాలన్నారు.

బడికి పంపించాలి..

బండ్లగూడ,జూన్ 6 : బడీడు పిల్లలను బడికి పంపించాలని ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. గురువారం రాజేంద్రనగర్ మండల పరిధిలోని బుద్వేల్ గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పలు బస్తీల్లో పర్యటించి.. ఇంటింటికి తిరిగి బడీడు పిల్లలు ఉంటే వారిని పాఠశాలకు పంపించాలని కోరారు.

భారీ వర్షం.. కూలిన చెట్లు

బంజారాహిల్స్ రోడ్ నం. 3లో కూలిన చెట్టుకొమ్మలు తొలగిస్తున్న డీఆర్ఎఫ్ సభ్యులు

బంజారాహిల్స్,జూన్ 6: ఖైరతాబాద్ నియోజకవర్గంలో గురువారం సాయంత్రం కురిసిన వర్షంతో పలు ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు విరిగిపడడంతోపాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట తదితర ప్రాంతాల్లో ప్రధాన రహదారుల్లో వరదనీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్ నెమ్మదిగా సాగింది. బంజారాహిల్స్ రోడ్ నం.3లోని ఆల్మండ్ హౌజ్ వెనకాల భారీవృక్షం కుప్పకూలి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మీద పడిపోవడంతో కరెంట్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. జీహెచ్ఎంసీ డీఆర్ఎఫ్ బృందం సభ్యులు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు.

శిథిలావస్థలో ఉన్న ఇండ్ల కూల్చివేత

బండ్లగూడ,జూన్ 6 : వర్షకాలం సమీపిస్తుండటంతో మాన్‌సూన్ సిబ్బంది అప్రమత్తం అయ్యారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఐదు డివిజన్లలో ఐదు మాన్‌సూన్ బృందాలను ఏర్పాటు చేశారు. వర్షం కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డీసీ రవి కూమార్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో టౌన్ ప్లానింగ్ ఏసీపీ ఖదర్ ఆధ్వర్యంలో శిథిలావస్థలలో ఉన్న 14 భవనాలను గుర్తించి..గత రెండు రోజులుగా ఆరు ఇండ్లను కూల్చి వేసి అందులో ఉన్న వారిని పునరావాసానికి తరలించారు. శిథిలావస్థలో ఉన్న ఇంటి వారు ఇల్లును ఖాళీచేయక పోతే వారికి నోటీసులు అందజేస్తున్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమకు ఫిర్యాదు చేయవచ్చని ఉప కమిషనర్ రవికుమార్ తెలిపారు.

కాంగ్రెస్ పాలనలో బీసీలకు అన్యాయం

ఆల్ ఇండియా బ్యాక్‌వర్డ్ పీపుల్ సునామీ పార్టీ జాతీయ అధ్యక్షుడు భూపాల్ గౌడ్

ఖైరతాబాద్, జూన్ 6: బీసీలకు న్యాయం చేస్తామని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ ముందుగా బీసీని ముఖ్యమంత్రి చేయాలని ఆల్ ఇండియా బ్యాక్‌వర్డ్ పీపుల్ సునామీ పార్టీ జాతీయ అధ్యక్షుడు భూపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 76 సంవత్సరాల కాలంలో అత్యంత కాలం కాంగ్రెస్ పాలించిందని, కానీ బీసీలకు మాత్రం ఒరగబెట్టిందేమి లేదన్నారు. బీసీల ఓట్లతో గెలిచి కనీసం చట్టసభల్లో సరైన ప్రాధాన్యత కల్పించడం లేదని, కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ అధిష్టానానికి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణలో బీసీని ముఖ్యమంత్రి చేయాలన్నారు. దశాబ్దాల కాలంగా బీసీలకు సంబంధించి కేసులు అనేకం పెండింగ్‌లో ఉన్నాయని, ఆ వర్గాలకు అనుకూలంగా ఇచ్చిన తీర్పులను సైతం అమలు చేయకుండా పాలక ప్రభుత్వాలు తాత్సారం చేస్తున్నాయన్నారు. బీసీలు చైతన్యమై అగ్రవర్ణాలకు ప్రాధాన్యత ఇస్తున్న పార్టీలకు గుణపాఠం చెప్పాలని కోరారు.

అన్నదానం..

శంషాబాద్ రూరల్, జూన్ 6 : బీఆర్ఎస్ శంషాబాద్ మున్సిపల్ లీగల్‌సెల్ అధ్యక్షుడు కొన్నమొల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం శంషాబాద్ పట్టణంలోని కట్టమైసమ్మ దేవాలయం వద్ద ఉచిత అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మేకల వెంకటేశ్, బీఆర్ఎస్ నాయకులు , ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

యూసుఫ్‌గూడలో మాన్‌సూన్ బృందాలు సిద్ధం

సమస్యాత్మక ప్రాంతాల్లో 17 స్టాటిక్ టీమ్‌లు..

యూసుఫ్‌గూడ సర్కిల్ బోరబండలో పనులు చేపడుతున్న మాన్‌సూన్ సిబ్బంది

జూబ్లీహిల్స్,జూన్6 : యూసుఫ్‌గూడ సర్కిల్‌లో వర్ష సహాయక చర్యలు చేపట్టేందుకు మాన్‌సూన్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని ఈఈ రాజ్‌కుమార్ తెలిపారు. ఈ ఏడాది వర్షాకాలం ముగిసే వరకు మాన్‌సూన్ బృందాలు అత్యవసర సహాయక పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. జీహెచ్ఎంసీ 19వ సర్కిల్‌లోని యూసుఫ్‌గూడ, వెంగళరావునగర్, రహ్మత్‌నగర్, బోరబండ, ఎర్రగడ్డ డివిజన్‌లలో 5 ఎమర్జెన్సీ వాహనాలతో మాన్‌సూన్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో 17 స్టాటిక్ పాయింట్లు గుర్తించి.. ఆయా సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. బుధవారం కురిసిన భారీ వర్షానికి రోడ్లపై వేసిన బురదమేటలను జీహెచ్ఎంసీ అధికారులు మాన్‌సూన్ సిబ్బందితో కలిసి యుద్ధప్రాతిపదికన తొలగించారు. ఆయా పనులను ఈఈ రాజ్‌కుమార్ అధికారులతో కలిసి పరిశీలించారు.

మురుగునీటి కాల్వ నిర్మాణ పనులు ప్రారంభం

మురుగునీటి కాల్వ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ ఏఈ శ్రీనివాస్

మణికొండ, జూన్ 6 : 'నడిరోడ్డుపై మురుగు పరుగు' అనే శీర్షికన గురువారం 'నమస్తే తెలంగాణ'లో వెలువడిన కథనానికి నార్సింగి మున్సిపాలిటీ అధికారులు స్పందించారు. మున్సిపల్ ఏఈ శ్రీనివాస్ ..జేసీబీల సహాయంతో మురుగునీటి కాల్వ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఇందుకోసం రూ.1.5కోట్లతో గండిపేట చౌరస్తా నుంచి ఎంజీఐటీ వరకు దాదాపు మూడు అడుగుల డయాతో మురుగునీటి కాల్వను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని ఏఈ తెలిపారు. గతంలోనే ఈ పనులను ప్రారంభించాల్సి ఉండగా ఎన్నికల నిబంధనలు అడ్డురావడంతో ఆలస్యం జరిగిందన్నారు. మరో పది రోజుల్లో ఎంజీఐటీ పక్కన ఉన్న కల్వర్టు నుంచి ఓషియర్‌పార్కు దగ్గరగా మురుగునీటి కాల్వను నిర్మిస్తున్నామన్నారు. కోకాపేట గ్రామ పరిధిలోని మురుగునీటి కాలువలకు అనుసంధానం చేయనున్నట్లు వెల్లడించారు. 'నమస్తే తెలంగాణ' కథనంతో ఎట్టకేలకు తమ సమస్య పరిష్కారం అయ్యిందంటూ స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మ్యాన్‌హోళ్లపై సేఫ్టీ గ్రిల్స్..

జూబ్లీహిల్స్,జూన్6 : వర్షాలతో పాడచారులకు, వాహనదారులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. లోతట్టు ప్రాంతాల్లో మ్యాన్‌హోళ్లపై సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేస్తున్నారు. వాటర్ లాగింగ్ పాయింట్‌లలో డీప్ మ్యాన్‌హోళ్ల వద్ద ముందు జాగ్రత్త చర్యగా ఈ గ్రిల్స్ ఏర్పాటు చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాల్లో వరద ప్రవాహానికి.. ఓవర్ ఫ్లో ధాటికి మ్యాన్‌హోళ్లు పక్కకు జరిగే ప్రమాదముండడంతో జలమండలి అధికారులు సమస్యాత్మక ప్రాంతాల్లో మ్యాన్‌హోళ్లపై ఈ సేఫ్టీగ్రిల్స్‌ను అమరుస్తున్నారు. జలమండలి డివిజన్-6 జీఎం హరిశంకర్ ఆదేశాలతో మ్యాన్‌హోళ్ల వద్ద భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు ఎల్లారెడ్డిగూడ సెక్షన్ మేనేజర్ శ్యామ్ తెలిపారు. ఎల్లారెడ్డిగూడ, యూసుఫ్‌గూడలలో ఏర్పాటుచేస్తున్న సేఫ్టీ గ్రిల్స్ పనులను సిబ్బందితో కలిసి ఆయన పర్యవేక్షించారు.

అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

మణికొండ, జూన్ 6: అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దుడ్డు ఆకాశ్, భోగాల శ్రీకాంత్ కోరా రు. ఈ మేరకు గురు వారం వారు.. అవినీతి, అక్రమాలపై నార్సింగి మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని గండిపేట్ గ్రామంలో ఉన్న ఖాళీ స్థలంలో ఎలాంటి ఇండ్లను కట్టకుండానే నార్సింగి మున్సిపాలిటీ అధికా రులు 12 ఇండ్లకు ఇంటి నంబర్లను మంజూరు చేశారన్నారు. ఈ ప్రాంతంలో ఒక్కో ప్లాట్ విలువ ఆరు కోట్లకు పైగా ఉంటుందన్నారు. ఇంత విలువైన స్థలం లో ఇండ్లను కట్టకుండానే అక్రమంగా ఇంటి నంబర్లను ఎందుకు ఇచ్చారో అనే విషయంపై విచారణ చేపట్టాలని కమిషనర్‌ను కోరారు.

శనీశ్వరుని జయంతి సందర్భంగా ఖైరతాబాద్ మింట్ కాంపౌండ్‌లోని శక్తి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ రోహిన్ రెడ్డి, చిత్రంలో టీపీసీసీ నేత మధుకర్ యాదవ్, తదితరులు –ఖైరతాబాద్

విద్యతో అన్ని సాధించవచ్చు

సోమాజిగూడలోని ది పార్క్ హోటల్‌లో సవరియా ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్, యూనివర్సిటీ ఆఫ్ రోహెన్‌ప్టన్ లండన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సినీనటి రాశీ కన్నా పాల్గొని ప్రసంగించారు.
– ఖైరతాబాద్, జూన్ 6

నీటి సమస్యను పరిష్కరించండి

బండ్లగూడ. జూన్ 6 : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్‌లో మంచినీటి సరఫరాను పెంచాలని కార్పొరేటర్ సాగర్‌గౌడ్ కోరారు. ఈ మేరకు గురువారం ఆయన.. జలమండలి మేనేజర్ శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాగర్ గౌడ్ మాట్లాడుతూ .. కాళికానగర్ ఎన్ఎఫ్‌సీ కాలనీ, మల్లికార్జుననగర్, వికార్ సెక్షన్ కాలనీలలో వారం రోజులకు ఒకసారి నీటి సరఫరా జరుగుతుందన్నారు. వెంటనే అధికారులు స్పం దించి నీటి సరఫరాను పెంచి ప్రజలకు రోజు విడిచి రోజు నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

బ్యూటీషియన్ దృష్టి మళ్లించి

హ్యాండ్ బ్యాగ్ చోరీ..

వెంగళరావునగర్, జూన్ 6 : బ్యూటీషియన్ దృష్టి మళ్లించి హ్యాండ్ బ్యాగ్‌ను అపహరించుకెళ్లిన ఘటన బుధవారం అమీర్‌పేటలో జరిగింది. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. ఎల్లారెడ్డిగూడ సంజయ్ గాంధీ నగర్‌కు చెందిన మామిడి సుకీర్తన అమీర్‌పేట గమణేశ్ మండపం వద్ద తేజస్విని బ్యూటీ పార్లర్‌ను నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం తన బ్యూటీపార్లర్‌కు ముగ్గురు గుర్తు తెలియని మహిళలు వచ్చారు. బ్యూటీ పార్లర్ నిర్వాహకురాలు సుకీర్తనను బ్యూ టీ పార్లర్ వివరాలు అడిగి ఆమె దృష్టి మళ్లించి...రూ.60 వేలు విలువైన బంగారు ఆభరణాలు ఉన్న ఆమె హ్యాండ్ బ్యాగ్‌ను చోరీ చేశా రు. బాధితురాలు సుకీర్తన ఇచ్చిన ఫిర్యాదు మేరకు మధురానగర్ పో లీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

స్వచ్ఛమైన గాలికి మొక్కలు నాటాలి

పర్యావరణ దినోత్సవంలో అధికారులు

మణికొండ, జూన్ 6: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు నిర్వహిస్తున్న ఎస్‌పీవీ అయిన ఐఆర్‌బీ గోల్కొండ ఎక్స్‌ప్రెస్ వే ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గురువారం నానక్‌రామ్‌గూడలోని ప్లాజా వద్ద ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌బీ గోల్కొండ ఎక్స్‌ప్రెస్ వేలోని పలువురు సీనియర్ అధికారులు, ప్రాజెక్టు సిబ్బంది, హెచ్ ఎండీఏ అధికారులు కూడా పాల్గొని మొక్కలు నాటారు. ప్రస్తుత పరిస్థితిలో పర్యావరణాన్ని కాపాడాల్సిన అవసరంపై సిబ్బంది, కార్మికులకు కంపెనీ అధికారులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. వాహన కాలుష్యాన్ని తగ్గించడానికి వీలైనన్ని ఎక్కువ మొక్కలు నాటాలని ఈ సందర్భంగా అధికారులు పిలుపునిచ్చారు. మరింత స్వచ్ఛమైనగాలి కావాలంటే మరిన్ని మొక్కలు నాటాలని తెలిపారు. తద్వారా భావితరాలకు మెరుగైన పర్యావరణాన్ని అందించగలమని అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తామని, చెట్లు పెంచుతామని, ఇంధనాన్ని వృథా కానివ్వమని, మానవ నిర్మిత విధ్వంసాల నుంచి భూమాతకు రక్షణ కల్పిస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, సిబ్బంది

మొక్కలు నాటుతున్న దృశ్యం

బీసీపీఎల్ విజేత పవర్‌హిట్టర్స్ టీమ్

హైదరాబాద్, ఆట ప్రతినిధి: అత్తాపూర్‌లోని స్టైయిట్ డ్రైవ్ వేదికగా జరిగిన బాక్స్ క్రికెట్ ప్రీమియర్ లీగ్(బీసీపీఎల్)లో పవర్‌హిట్టర్స్ టీమ్ విజేతగా నిలిచింది. గురువారం జరిగిన ఫైనల్లో పవర్ హిట్టర్స్..పూర్‌బాయ్స్‌పై ఘన విజయం సాధించింది. తొలుత పూర్ బాయ్స్ 7 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 40 పరుగులు చేసింది. తర్వాత లక్ష్యఛేదనకు దిగిన పవర్‌హిట్టర్స్ 6.5 ఓవర్లోనే విజయాన్నందుకుంది. సూపర్ బౌలింగ్‌తో ఆకట్టుకున్న శంకర్‌సింగ్ రాజ్‌పుత్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది. ముగింపు కార్యక్రమానికి అజయ్‌కుమార్ అగర్వాల్, అమ్రిత్‌కుమార్, అరుణ్‌కుమార్, వేద్‌ప్రకాశ్ హాజరయ్యారు.

ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి సన్మానం..

మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 6: అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి బీజేపీతోనే సాధ్యమవుతుందని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ నుంచి నాయకులు, కార్యకర్తలతో పెద్ద ఎత్తున తరలివెళ్లి చేవెళ్ల లోక్ సభ ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని కలిసి పూలబొకేలు అందజేసి, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. బీజేపీని అన్ని విధాలుగా సంస్థాగతంగా బలోపేతం చేయడానికి భవిష్యత్‌లో కూడా అందరూ కలిసి కట్టుగా సమష్టిగా కృషి చేయాలన్నారు.

చంద్ర రాజేశ్వరరావు సేవలు శ్లాఘనీయం

హిమాయత్‌నగర్,జూన్6: సమాజానికి తొలితరం కమ్యూనిస్టు నేత, దివంగత చంద్ర రాజేశ్వరరావు అందించిన సేవలు శ్లాఘనీయమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్యపద్మ, రాష్ట్ర నాయకురాలు పి.ప్రేంపావని అన్నారు. చంద్ర రాజేశ్వరరావు 110వ జయంతి సందర్భంగా గురువారం హిమాయత్‌నగర్‌లోని మఖ్దుం భవన్‌లో చంద్ర చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కష్ట జీవుల అభ్యున్నతి కోసం చంద్ర తన జీవితాన్నే అంకితం చేశారని, ఆయన ఆశయాలను కొనసాగించాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆర్.అంజయ్యనా యక్, కసిరెడ్డి మణికంఠరెడ్డి, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కుంభాభిషేక మహోత్సవం

బంజారాహిల్స్ రోడ్ నం. 2లోని ఇందిరానగర్ శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో కుంభాభిషేక మహోత్సవం గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన జరిగి 41రోజులు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన కుంభాభిషేకం, శాంతి హోమం, తదితర పూజల్లో ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డితో పాటు స్థానిక నాయకులు మోహన్‌యాదవ్, బాబాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.
– బంజారాహిల్స్, జూన్ 6

వరద నీరు నిలిచిపోకుండా చర్యలు

వెంగళరావునగర్, జూన్ 6 :వరదనీరు రోడ్ల పై నిలిచిపోకుండా బల్దియా అధికారులు చర్యలు తీసుకోవాలని వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ కోరారు. గురువారం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. వెంగళరావునగర్ డివిజన్‌లోని జవహర్ నగర్, మసీదు గడ్డ,టవర్ గల్లి, వెంగళరావునగర్ కాలనీ, మధురానగర్ మెట్రో స్టేషన్ పక్కన ఏరియాలోని వరదనీరు నిలిచిన ప్రాంతాలను ఆమె పరిశీలించారు. వరదనీటిని వెంటనే తొలగించే ఏర్పాట్లు చేయాలని కోరారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఈఈ రాజ్ కుమార్, డీఈ రామచం దర్ రాజు, వర్క్ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

బలరాం (ఫైల్)

మద్యానికి బానిసైన వ్యక్తి అదృశ్యం

ఖైరతాబాద్, జూన్ 6 : మద్యానికి బానిసైన ఓ వ్యక్తి కనిపించకుండా పోయాడు. పోలీసుల వివరాల ప్రకారం...ఖైరతాబాద్ నెహ్రూనగర్‌లో కె. అలివేలు, బలరాం దంపతులు నివాసం ఉంటున్నారు. బలరాం ఓ సంస్థలో ఆఫీస్ బాయ్ గా పనిచేస్తున్నాడు. అయితే మద్యానికి బానిసకావడంతో గత నెల 16న ఇంటి నుంచి బయటకు వెళి తిరిగి రాలేదు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కుక్కల దాడిలో చిన్నారులు, మహిళకు గాయాలు

బండ్లగూడ,జూన్ 6: బండ్లగూడ జాగీ